## అతని సున్నితమయిన మనస్తత్వం విధి నిర్వహణకు ఆటంకం అయిందా?

**పి.వి.డి.యస్. ప్రకాష్ కథ**

# అశ్రుగంగ

కేలండర్ చెట్టు ఒక్కొక్క ఆకే నేలరాలుస్తూ శిశిరంలో శివమెత్తుతోంది. మానం కోల్పోయిన వర్తమానం గతం కౌగిట బందీ అవుతోంది.

కాలం చేస్తున్న ఇంద్రజాలంలో నిశ్శబ్దంగా జారిపోతున్న సంఘటనలను సమీకరిస్తూ చరిత్రపుటల్లో కొన్నింటిని పేర్చే అక్షరశిల్పినైన నేను మౌనంగా రోదిస్తున్నాను.

ఓర్పు — ఓదార్పులేని ఈ లోకంలో నా నడక ఇంకా ఎన్నాళ్ళని?

చిన్నతనంలో నేదిద్దిన ఓనమాలు ఎంతో అమాయకంగా వున్నాయి. కొన్ని అక్షరాల సంపుటి అయిన పదాలు ఒక్కోసారి ప్రణవమై, ప్రణయమై ప్రళయమవుతాయని తెలియని ఆ దశలో అక్షరాలు అమాయకంగానే కనిపించాయి.

నేదు.

తొలి కోడి కూయకముందే;

తూర్పున ఏ అదృశ్య చిత్రకారుడో నిశీధి విహాయసానికి తన కుంచెతో రంగులు అద్దకముందే

మీ ఇంటి ఓ తలుపుసందునుంచో, కిటికీ రెక్కచాటునుంచో దబ్బునపడే ఓ వార్తా పత్రికలోని నల్లని అక్షరాలు చూస్తుంటే మీకేమనిపిస్తోందో తెలియదు కాని

నాకు

నాకనిపిస్తుంది

అక్షరాలలో అగ్నికీలలు ఉన్నాయని

అపుడు.



తెలుగునాట వెలువడుతున్న దినపత్రికలో నేనొక సబ్ ఎటిటర్‌ని. ఉద్యోగంలో జాయిన్ అయిన కొత్తలో అనుకున్నాను నా కలం కరవాలమై అవినీతిపై ధ్వజం ఎత్తుతుందని

వ్యధార్త జీవుల యధార్థగాధలు నా కలంలోని విషాదాశ్రువులై జాలువారుతాయని నిజమే.

నా ఎదుట ఉన్నఫోన్ రింగయినప్పుడు

నిశ్శబ్దంలో ఓ సుందరి సుతారంగా మీటిన వీణాతం(త్రి)లోని సంగీతం వినిపించేది కానీ ఇప్పుడు

అదే ఫోను రింగవుతుంటే యముని మహిషపు లోహపుగంట నినదించినట్లు విషాదంగా అయిపోతుంది నా మనసు. ఆ ఫోన్ తీగలే నా గొంతు చుట్టూ ఉరితాళ్ళలా బిగిసిపోతున్న అనుభూతి,

"హలో" నీరసంగా అంటే

రా(ష్ట్రం)లోని ఏ జిల్లా విలేఖరో వార్త వినిపిస్తాడు నిదానంగా.

ఖాకీ బట్టల కసాయి గుండె కాలరాచిన ఏ పడతికథో విషాదంగా మోగేది ఆ ఫోన్ తీగలో.

తీ(వ్ర)వాదుల బాంబుదాడిలో మరణించిన ఏవ్యక్తి వివరమో తెలిసేది బాధగా.

నా భర్త నుంచి నన్ను రక్షించండి అనే అబల ఆర్తనాదం వెనుక ఓ వేదగానం వినిపిస్తుంది ఈ దేశంలో.

వరకట్నం కారణంగా ఈ దేశంలో ఓ ఆడది కార్చే కన్నీటికి సమంగా ఏ జీవనది సరిపోతుంది.

గాయపడిన శాంతి కపోతం నెత్తుటి ధారలోని ఒక్కో చుక్కలా (ప్ర)తి వేకువనే వచ్చే దినప(త్రి)కలో రక్తసిక్తమైన అక్షరాలలో

ఎన్ని సజీవ దహనాలో

ఎన్ని వరకట్న మరణాలో

మతకల్లోలాలు— దురాగతాలు.

అత్యాచారాలు— అన్యాయాలు

ఘోర కలికి అద్దం పట్టే దృశ్యాలు ఎన్నెన్నో?

* * *

ఒన్ మినిట్

తల ఎత్తి చూసాను.

"వరకట్న చావు వర్త రాస్తున్నా ఈ లీడ్ ఎలా వుంది" అడిగాడు ఓ సబ్ ఎడిటర్.

చదవమన్నట్లు చూసాను అతనివంక.

"(ప్రే)మతో కౌగిలిస్తాయనుకున్న భర్త బాహువులే విషరాహువులై కాటేస్తే కల్యాణ సమయంలో మోగిన వాయిద్యాలే మరణ మృదంగాలై ఓ యువతిని వల్లకాటికి సాగనంపాయి"

"బాగుంది (ప్రొ)సీడ్'?

అతను మళ్ళీ వార్త రాయడంలో నిమగ్నమయ్యాడు. నేనూ అక్షరాలతో కుస్తీ పడుతున్నాను. నాకు నవ్వొచ్చింది క్షణంసేపు.

ఓ ఇంటికి రాణిగా వచ్చిన (స్త్రీ) కాళ్లపారాణి ఆరకుండా కాటికి వెడుతుంటే అయినవారి వేధవకు అంతుంటుందా? కడుపు పగిలి శోకంతో గుండె చెరువై ఆ (స్త్రీ) ఆత్మీయులు విలపిస్తుంటే ఇక్కడి ఈ డెస్క్ లో ఆవార్త రాసే సబ్ ఎడిటర్ కి కవితావేశం.

ఒకరికి గుండెకోత

వేరొకరిది అందమైన కథ.

* * *

హలో సుతారం వీణ మీటినట్లు మధురమైన గొంతు విని ఆలోచన ము(ద్ర)లోంచి బయటకు వచ్చాను.

ఎదురుగా స్వప్న.

"రండి. కాఫీ తాగుదాం"

లేచాను;.

నడుస్తుంటే దారిలో అంటుదామె "విన్నాక పిక్చర్ చూసాను. ఆ చిత్ర దర్శకుడు జర్నలిస్ట్, పాత్రను చాలా అసహజంగా చిత్రకరించారు. మాసిన గుడ్డలు, పెరిగిన గడ్డం భుజాన ఓ సంచి కళ్ళద్దాలు."

నవ్వాను;

"మిమ్మల్ని చూసాక అనిపించింది మళ్ళీ నా అభిప్రాయంలో తప్పుందేమోనని."

'అంటే'

"ఏంలేదు. ఉద్యోగంలో జాయినయిన దగ్గర నుంచి చూస్తున్నాను మిమ్మల్ని. రోజురోజుకి విరాగిలా మారిపోతున్నారు. ఏమయింది మీకు?"

ఇంతలో హోటల్ వచ్చింది;

ఓ మూలగా ఉన్న టేబుల్ దగ్గర ఎదురెదురుగా కూర్చున్నాం ఇద్దరం. కాఫీకి ఆర్డరిచ్చి;

ఊ చెప్పండి.

"ఏమిటి"

"ఇందాకటి నా ప్రశ్నకు జవాబు"

"స్వప్నా" నెమ్మదిగా అన్నాను.


"నేను నేను ఈ ఉద్యోగానికి అనర్హుడినేమో? ఎందుకంటే ప్రేమ విషాదం, అభిమానం లాంటి మనోవికాసాలకి దూరంగా ఓ శిలలా వుండాలి. కానీ నాకదిలేదు. వార్తల్లో మునిగిపోతాను. ఒక్కోసారి రాత్రుళ్ళు నిద్దుర కరువైపోతోంది" చెప్పాను.

స్వప్న చూస్తోంది నావంక అదేపనిగా.

ఈ స్వప్నంటే ఎందుకో తెలీదుకాని ఎంతో అభిమానం.

బాహ్య సౌందర్యాన్ని ఒక పక్కకుపెడితే ఆమె అంతరంగంలోని ఔన్నత్యం హిమశైల శిఖరం కూడా.

అందుకేనేమో?



డెస్క్‌లో ఆమె అంటే అందరూ అభిమానిస్తారు.

స్త్రీలోని సంపూర్ణత్వం ఈమెలో వుంది.

నా మటుకు నాకు ఈమె.

తల్లి, చెల్లి

చివరకు చివరకు

గురువు కూడా.

సర్వర్ తెచ్చిన కాఫీ సిప్ చేస్తూ నెమ్మదిగా అంది స్వప్న. మీరు మరీ మూవయిపోతున్నారు. అంత సున్నితత్వం పనికిరాదు సుమా.

* * *

యమునిమహిషపు లోహపుగంట

అదే ఫోను మళ్లీ రింగయింది.

రిసీవర్ ఎత్తాను.

ఆదిలాబాద్ జిల్లా విలేకరి గొంతు వినిపించింది.

మెరుపు వరదలో చిక్కుకున్న దక్షిణ ఎక్స్‌ప్రెస్ కథనం అది. కొట్టుకుపోయిన బోగీలలో మృతుల సంఖ్య వివరంగా తెలీడంలేదు. ఇంకా వార్త ఏదో చెబుతున్నాడు అతి గాభరాగా.

ఇంతలో రిసీవర్ చేజారిపోయింది. కలం ముందుకు సాగడంలేదు. నిటార్రుగా చూస్తుండిపోయాను అలా శిలలా,

వెంటనే రిసీవర్ అందుకుంది స్వప్న.

మౌనంగా తీసుకుంటోంది వార్తని

సమాచారం సేకరిస్తోంది ఫోన్ ద్వారా స్వప్న.

పదినిముషాలు గడిచాయి.

గెటప్ అంది స్వప్న

ఆమెవెంట నేనూ నడిచాను భారంగా;

హోటల్‌లో ఎదురెదురుగా నేనూ ఆమె

"ఇంత సున్నితత్వం పనికిరాదు. అది మామూలు వార్త అనుకున్నారా చనువుగా నిందిస్తూ అందామె.

మాట్లాడలేదు నేను;

"రేపు అన్ని దినపత్రికలలోనూ పతాక శీర్షిక ఇదే" చెబుతోంది స్వప్న.

ఆర్డరిచ్చిన కాఫీ ముందుకొచ్చింది.

మాడు నీలో రచనాశక్తి వుంది. చూసినా విన్నా చదివిన సంఘటనలను రసవత్తరంగా రాసే నేర్పు నీలో వుంది. అందుకే ఇంత బెంబేలు పడుతున్నా డెస్క్‌లో ఉంచారు. ఎప్పటికయినా మారుతారనే ఉద్దేశంతో.' వింటున్నాను మౌనంగా. ఏం మాట్లాడాలో అర్థం కావడంలేదు నాకు.

'చిన్నతనం నుంచి ఏ దుర్వార్త విన్నా చలించిపోయే సున్నితత్వం నరనరాన జీర్ణించుకుపోయింది. ఈవిధి సక్రమంగా నిర్వహించగలనా? అన్నదే ప్రస్తుత సంశయం.'

'కమాన్ రడీ అవు. ఇందాక న్యూస్ ఎడిటర్‌తో నీ సంగతి ప్రస్తావించాను.ఆయన ఫోటోగ్రాఫర్ అక్కడికి వెడుతున్నారు. ఫోటోలతో ఇంకా బాగా వార్తను ప్రచురించేందుకు వారితోపాటు నువ్వు వెళ్ళు. అర్థమవుతుంది రిపోర్టింగ్ అంటే ఏమిటో?"

ఇద్దరం కలిసి రెండో అంతస్తు వాటుతుండగా ఎదురుగా గదిలో విశ్రాంతి తీసుకుంటున్న యంత్రభూతం కనిపించింది. ఉద్యగంలో జాయినైన కొత్తలో మాశాను ఆసక్తిగా ఈ యంత్రాన్ని.

తర్వాత ఇదే.

ఇప్పుడే శ్రద్ధగా చూడడం.

''ఏంటలా చూస్తున్నావు అడిగింది స్వప్న

''ఏంలేదు''సిగ్గుపడుతూ అన్నాను.అంతే.

* * *

కారు శరవేగంతో వెళుతోంది.

ప్రమాదస్థలికి చేరుకుంది కారు. హడావుడిగా దిగారు ఫోటోగ్రాఫర్, న్యూస్ ఎడిటర్.

నీరసంగా నిస్తేజంగా నేనూ వారి ననుసరిస్తున్నాను.

అక్కడి మా విలేకరి స్వాగతం చెప్పి మరోసారి ప్రమాద వృత్తాంతాన్ని వినిపించాడు.

చెల్లాచెదురైన రైలుబోగీలు ఏటినీటిలో ఇసుకమేటలో కూరుకుపోయిన శవాల గుంపులు

తనవారిని కోల్పోయిన పుట్టెడు దుఃఖంతో జనం.

ఆ ప్రదేశమంతా రుణభూమిగా దృగ్గోచర మవుతోంది. విధి ఆడిన క్రీడలో మరో కురుక్షేత్ర ఘట్టం ఇది కాబోలు. ఒక్కొక్క వ్యక్తిని కదిలిస్తే చాలు కన్నీటి కాలువలు.

కరడుకట్టిన హృదయాలను సైతం కరిగించే బాధామయగాధలు.

న్యూస్ ఎడిటర్ ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా ఆప్యాయంగా పిలిచి భోగట్టా సేకరిస్తున్నారు.

విషణ్ణ వదనాలతో వారు చెప్పే యధార్థ గాధలను నోటు చేసుకుంటున్నానరు.

ప్రమాదం ఎలా సంభవించింది.

డ్రైవర్‌దే తప్పు? బతికి బట్టకట్టిన వారు అధికారులు ఇచ్చిన సమాచారం సేకరిస్తున్నారు.

తల్లితండ్రి కోల్పోయి తనుమాత్రం మిగిలిన పదమూడేళ్ళ బాలిక కథనం హృదయవిదారంగావుంది.

వీటన్నింటినీ హ్యూమన్ ఇంట్రెస్టింగ్ స్టోరీస్ అంటారు వార్త పపంచంలోని వారు.

రాక్షసనర్తనం చేసిన ఈ ప్రమాద సంఘటనకు అక్షరరూపం ఇస్తుండగా మా కారు కదిలింది మళ్ళీ.

* * *

''స్వప్నా!''

''ఊ''

జేబులోంచి ఓ కాగితం తీసి అందించాను.

"ఇదేమిటి"స్వప్న ప్రశ్నతో ఈలోకంలోకి వచ్చాను.

''అది రాజీనామా లేఖ.''అంత అగత్యం ఏంవచ్చింది ఇప్పుడు.?

"స్వప్నా ఆ ప్రమాదం జరిగిన ప్రాంతం సందర్శించిన తర్వాత నాకు ఈ ప్రమాదంపైనే వైరాగ్యం వచ్చింది. నిజం

నిత్యం కక్షలూ కార్పణ్యాలు ద్వేషాలు కాలేషాలతో నిండిన ఈ కుళ్లు ప్రజానీకానికి ఇటువంటి ప్రకృతి వైపరీత్యాలే తగిన వనుకుంటానా. మృత్యుముఖంలోకి సామూహికంగా పోతున్న అందరూ ఒరికినొకరం అనే ఐక్యమత్య భావంతో బతికి బట్టకట్టాలనుకుంటారు. ఆ సంఘటనల్లో ఇది నేచూసిన ఓ నాణానికి బొరుసు మాత్రమే. బొమ్మ ఇంకోటుంది.

"చెప్పు" వింతగా చూస్తూ అంది స్వప్న.

"అదే ప్రమాదంలో కూడా లాభపడాలని చూసే దగుల్బాజీ లోకం సంగతి మాట్లాడుతున్నాను. శవాల డబ్బులు, నగలు ఏరుకుని ఈ సమాధులపై తమ సౌధాలను వేసుకోచూసే కర్కశ రాక్షస ప్రవృత్తిగల మనుషుల గురించి మాట్లాడుతున్నాను. కొద్ది క్షణాల నిశ్శబ్దం తరువాత ఎక్కడికి పోతావు. ఏం చేస్తావు?" ఈ ప్రశ్న స్వప్న వేసిందే అయినా నా గుండె గొంతుకలో మూడు రోజులుగా కొట్టుమిట్టాడుతున్న ప్రశ్నే.

అందుకే నోరు విప్పాను. నా దేశం, నాగడ్డ సస్యశ్యామలం అనుకున్నాను. చిన్నతనాన నే చదివిన దేశభక్తి గేయాలు నాపై చిత్రమైన ప్రభావాన్ని చూపాయి.

సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం, వందే మాతరం అనుకొన్న భరత మాత దేహం నిండి ప్రస్తుతం రక్తశిక్తమైన గాయాలే కన్పిస్తున్నాయి. కులంతో, మతంతో, భాషలతో విడిపోతున్న ఈ దేశంలో ఏ మూల పరికించిన అగ్నికీలలే రుధిర జ్వాలలే మింటేకెగుస్తున్నాయి. ప్రతిదినం నరమేధంతో రక్తతర్పణ కావిస్తున్నా విచ్ఛిన్నకర శక్తులు ఒకవంకా, అతివృష్టి అనావృష్టి ప్రకృతి వైపరీత్యాలు మరోవంక, నేనేర్చిన అక్షరాలతో ఈ దారుణాలు విజృంభించలేను. ఆ శక్తి నాకులేదు. అందుకే నేవెడుతున్నాను. అన్నాను నేను.

మళ్ళ నేనే అన్నాను అశ్రుగంగ అక్షరంగా మారకూడదు. నా అక్షరాలు వెన్నెల్లో మల్లెపువ్వులు కావాలి. అందుకే నే వెడుతున్నాను. ఎక్కడికో తెలియని సుదూర ప్రపంచపు వాకిట్లోకి. కక్షలు కార్పణ్యాలు లేకుండా వెలుగుపూలు విరిసే చోటికి.

స్వప్న ఏదో చెప్పబోయింది. కానీ అంతలోనే తమాయించుకుంది. అయితే ఆమె అడగాలనుకున్న ప్రశ్నని నేను ఆమె కళ్ళల్లోనే చదివేసాను.

ముందుకు సాగాను.

సందు మలుపు తిరుగుతూ మరోసారి వెనక్కి చూసాను.

దూరంగా వార్తాపత్రిక కార్యాలయం.

ఆకాశాన్ని చుంబిస్తూ కన్పిస్తోంది. ఆ ఆవరణలో చిన్న ఆకారం. చేయి ఊపుతూ వీడ్కోలు చెబుతోంది,.

దగ్గరగా చూడలేదుకాని చూసివుంటే నాకూ ఆమె కనుకొలకుల్లో కనిపించి వుండేది అశ్రుగంగ.